

పల్లకీ సేవ నిర్వహిస్తున్న దేవస్థాన సిబ్బంది, భక్తులు

## మల్లూరు లక్ష్మీనర్సింహుడికి వైభవంగా పల్లకీ సేవ



సతీసమేతంగా లక్ష్మీనర్సింహస్వామి

మంగపేట అక్టోబర్ 24: మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీనర్సింహస్వామికి విజయ దశమి సందర్భంగా మంగళవారం రాత్రి పల్లకీసేవ(ఊరేగింపు) నిర్వహించారు. తొలుత గుట్టపై ఆలయ ప్రాంగాణంలోని యాగశాలలో ఆదిలక్ష్మి-చెంచులక్ష్మి సహిత లక్ష్మీనర్సింహస్వామికి అభిషేక పూజలు చేశారు. నూతన వస్త్రాలతో అలంకరించారు. అనంతరం సంప్రదాయ పూజలు జరిపి, పల్లకీలో ఆసీనులను చేసి మేళ వాయిద్యాల నడుమ గుట్టపై నుంచి ఊరేగింపుగా మల్లూరు గ్రామానికి తీసుకొచ్చారు. సంక్రాంతి మండపంపై పూజలు చేసి వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారి పల్లకీ ఎదుట నీళ్లారబోస్తూ కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఈవో సత్యనారాయణ, ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ ముకుందం, డైరెక్టర్లు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

పాలకుర్తి, అక్టోబర్ 24 : ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని బీఆర్ఎస్ నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జోగు గోపి తెలిపారు. రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు లక్ష మెజార్టీతో గెలుపొందుతారని ఆయన పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా మంత్రి ఎర్రబెల్లి కృషి చేశారని గోపి వివరించారు. అభివృద్ధిని ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను ప్రజలు నమ్మరని తెలిపారు. రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పోశాల పవన్‌గౌడ్, నాయకులు పసులాది వెంకటేశ్, పసులాది ప్రశాంత్, జంపాల రాజు, శంకర్‌నాయక్, శ్రావణ్ ,రవివర్మ ,అన్నమయ్య ,సంపత్‌రెడ్డి, నరేశ్ ,సిద్ధు, వెంకటేశ్ ,మధు, శ్రీను, వెంకి పాల్గొన్నారు.

# నాగజ్యోతి గెలుపు ప్రతి ఒక్కరి బాధ్యత

- గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలి
- అధిష్ఠానం నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలి
- అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలుపునకు పునాది
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు
- ములుగులో జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు. పక్కన బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, నాయకులు

ములుగు, అక్టోబర్ 24(నమస్తే తెలంగాణ): ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న బడే నాగజ్యోతిని అధిక మెజార్టీతో గెలిపించే బాధ్యతను ప్రతి ఒక్క కార్యకర్త తీసుకోవాలని, ఆమె గెలుపును భుజాన వేసుకొని పనిచేసే బాధ్యత అందరిపై ఉన్నదని పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. సోమవారం బండారుపల్లి రోడ్డులో కొత్తగా నిర్మించిన పార్టీ జిల్లా కార్యాలయాన్ని నాగజ్యోతి, కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అధిష్ఠానానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలన్నారు. గ్రామాల్లో ప్రజల్లోకి సంక్షేమ పథకాలు, అభివృద్ధిని తీసుకెళ్లి నాగజ్యోతి గెలుపునకు కృషి చేయాలని సూచించారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరూ పాల్పడవద్దని సూచించారు. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చిన తనను సంప్రదించవచ్చని అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు.

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నాగజ్యోతిని గెలిపించుకునేందుకు అందరు శక్తివంచన లేకుండా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, ఎంపీపీలు గండ్రకోట శ్రీదేవీ సుధీర్ యాదవ్, జీ రుద్రమదేవి, సూడి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ హరిబాబు, ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, పార్టీ మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, లక్ష్మీనారాయణ, సునీల్‌కుమార్, రమణారెడ్డి, సాయిబాబు, ములుగు పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, మాజీ ఎంపీపీలు ఎం వినయ్‌కుమార్, డీ రమేశ్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ రియాజ్ మిర్జా, ఎంపీటీసీలు జీ సమ్మయ్య, విజయ్‌రాంనాయక్, లాలు, నాయకులు ఎస్ శశికాంత్, ప్రదీప్‌రావు, వీ సత్యనారాయణరావు, ఎస్ రమేశ్‌రెడ్డి, వీ భిక్షపతి, చంద్రమౌళి, రాంబాబు, జీ నగేశ్, చిన్ని కృష్ణ, ఈ వెంకన్న, అమర్‌సింగ్, బీ మురళి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి 50 మంది బీఆర్ఎస్‌లో చేరిక



జై కేసీఆర్, జై జై బీఆర్ఎస్ నినాదాలు చేస్తున్న జడ్పీటీసీ రుద్రమదేవి, పార్టీలో చేరిన వారు

వెంకటాపూర్, అక్టోబర్ 24: మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ మహిళా నాయకులు జడ్పీటీసీ జీ రుద్రమదేవీ అశోక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం ములుగు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు, సీఎం కేసీఆర్ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మామిడి భద్రయ్య, ఈర్ల వనిత, రామంచ జ్యోతి, రామంచ రేణుక, కల్లెపు రమ, కల్లెపు కోమల, ఈర్ల శ్యామల, కుర్రి పెద్ద రాధ, కుర్రి రాధ, కుర్రి శ్రీలత, కుర్రి స్వప్న, కుర్రి శాంత, మైస లక్ష్మి, బొచ్చు సారమ్మ బీఆర్ఎస్‌లో చేరగా జడ్పీటీసీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాల వారికి అందుతాయని, మీరంతా బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కల్లెపు సుధాకర్, వార్డు సభ్యులు, బొచ్చు రాజేందర్, జూకంటి ఈశ్వరమ్మ, పిల్లలమర్రి శ్రీనివాస్, సీనియర్ నాయకులు దొడ్డ రామచందర్, సిలువేరు జగన్ పాల్గొన్నారు.

# కార్మిక కాలనీల్లో దసరా వేడుకలు




యైటింక్లయిన్ కాలనీ : మాట్లాడుతున్న పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 24 : పట్టణంలో దసరా పండుగ సంబురాలు అంబరాన్నంటాయి. సోమవారం రాత్రి వేంకటేశ్వర ఆలయం, షాపింగ్ కాంప్లెక్స్, వరసిద్ధి వినాయక మండపం, జయశంకర్‌నగర్, మహాత్మాగాంధీ నగర్, ఓసీపీ1 రోడ్డు, పోతనకాలనీలో జరిగిన వేడుకల్లో పెద్దపల్లి జడ్పీ చైర్మన్, మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్, ఆర్జీ-2 డీజీఎం (ఎ) ఎర్రన్న ముఖ్య అతిథులుగా పాల్గొని శమీ పూజ నిర్వహించారు. అనంతరం వైకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాంలీలా కార్యక్రమంలో వారు పాల్గొని రావణాసురుడి ప్రతిమను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో బతుకమ్మ, దసరా పండుగలను ఈ ప్రాంత ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకుంటారన్నారు. అలాంటి వేడుకలను షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో నిర్వహించడం సంతోషకరమన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. వైకే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కండె సురేశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గుర్తింపు సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, చెరుకు ప్రభాకర్ రెడ్డి, వైకే ఫౌండేషన్ సభ్యులు బెల్లంకొండ విజేందర్‌రెడ్డి, పోశం ఓదెలు యాదవ్, వేణుగోపాల్, వెంకటేశ్, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**గోలేటిటౌన్‌షిప్‌లో..**

రెబ్బెన, అక్టోబర్ 24 : బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్ కార్మిక క్షేత్రంలో సింగరేణి ఆధ్వర్యంలో దసరా వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ కోదండ రామాలయం నుంచి దేవతామూర్తులతో ఊరేగింపుగా శ్రీ భీమన్న క్రీడా మైదానం వరకు వెళ్లి మైదానంలో బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ ఆధ్వర్యంలో శమీ పూజలు నిర్వహించారు. అనంతరం పటాకులు కాలుస్తూ రావణాసురుడి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



రెబ్బెన : గోలేటి శ్రీ భీమన్న క్రీడామైదానంలో దహనమవుతున్న రావణాసురుడి బొమ్మ

## బీఆర్ఎస్‌తోనే సింగరేణి మనుగడ

గోదావరిఖని, అక్టోబర్ 24 : బీఆర్ఎస్‌తోనే సింగరేణి సంస్థ, కార్మికులకు మనుగడ ఉంటుందని ఆ పార్టీ నాయకుడు మాదాసు రాంమ్మూర్తి అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో సింగరేణి గనులు మూతపడి కార్మికుల సంఖ్య రోజురోజుకూ తగ్గి నష్టాల ఊబిలోకి వెళ్లిందన్నారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రద్దయిన వారసత్వ ఉద్యోగాలను సీఎం కేసీఆర్ కారుణ్య నియామకాల ద్వారా ఇప్పటికే 16 వేల మంది డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇచ్చి 20 వేలుగా ఉండే కార్మికుల సంఖ్యను 40 వేలకు తీసుకువచ్చారన్నారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బాయిబాట పట్టి సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారన్నారు. నాడు కాంగ్రెస్ హయాంలో కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదని, ఆర్ఎఫ్‌సీఎల్ మూతపడితే ఏం చేశారని ప్రశ్నించారు. ఇప్పుడు ఎన్నికలు రాగానే వచ్చి పరిశ్రమలను తీసుకువస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మేడిపల్లి ఓసీపీ జీవిత కాలం ముగిశాక కార్మికులు ఇతర ప్రాంతాలకు వెళ్లకూడదనే ఉద్దేశంతో ఈ ప్రాంత మనుగడ కోసం తాము పర్యావరణ హిత ఓసీపీ-5గా చేపట్టేందుకు కృషి చేశామన్నారు. కానీ కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ, ఇతర జాతీయ కార్మిక సంఘాలు ఓసీపీ-5కి తాము వ్యతిరేకం కాదని సంతకాలు చేసి ఇప్పుడు ఓసీపీ-5 వల్ల బొందలగడ్డగా మారుతుందని అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇంకా ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఐటీ పరిశ్రమను తీసుకవస్తున్నాడని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే నూతన పరిశ్రమలు, ఉద్యోగాలు వస్తాయని, కాంగ్రెస్‌ను నమ్మి ఓటు వేయవద్దని కోరారు. పార్టీ నాయకులు పీటీ స్వామి, నడిపెల్లి మురళీధర్ రావు, పర్లపల్లి రవి, మొగిళి, రత్నాకర్, సంతోష్ పాల్గొన్నారు.